# గ్యాస్, రేషన్ పంపిణీలో పారదర్శకత ఉండాలి.

..... జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్




పుట్టపర్తి ఏప్రిల్ 9 సీమ వార్త.

కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్ నందు పౌరసరఫరాల శాఖపై జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.గ్యాస్ ఏజెన్సీలు గృహ వినియోగదారులకు విధిగా డోర్ డెలివరీ చేయాలి. బుక్ చేసుకున్న వారికి ప్రాధాన్యత క్రమంలో సిలిండర్లు పంపిణీ చేయాలి. డెలివరీ బాయ్స్ అదనపు ఛార్జీలు వసూలు చేసినా, ప్రవర్తన సరిగ్గా లేకపోయినా ఏజెన్సీలపై కఠిన చర్యలు తప్పవు.నిత్యావసర సరుకుల చట్టం-1955 ప్రకారం గ్యాస్, రేషన్ సరఫరాలో అక్రమాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తాం. వలస కార్మికుల గ్యాస్ ఏజెన్సీల ద్వారా 5 కేజీల సిలిండర్లను అందుబాటులో ఉంచాలి.రేషన్ బియ్యం నాణ్యతపై వినియోగదారుల్లో సంతృప్తి స్థాయిని పెంచాలి. కొత్త బియ్యం వండుకునే విధానంపై ప్రతి రేషన్ షాపు వద్ద బ్యానర్లు, పోస్టర్ల ద్వారా అవగాహన కల్పించాలి.అంతేకాక కమర్షియల్ సిలిండర్ లు ను మొదటగా ప్రభుత్వ స్కూల్ ,హాస్పిటల్లకు , తర్వాత వాణిజ్య సముదాయము సంభందించిన పరిశ్రమలకు ,హోటల్ కు అందించాలని తెలియచేసారు.గ్యాస్ డెలివరీ ,రేషన్ పంపిణి ,వనిఎష యూనిట్లు,×జతీం సంతృప్త స్టాయీ వినియోగదారులలో రేషన్ మరియు గ్యాస్ పంపిణి ,6ఘ కేసులు నమోదు ,అక్రమ రవాణా మరియు పంపిణి, పెట్రోలుబంకులు ,గ్యాస్ ఏజెన్సీలు తనిఖీ లు గురించి పౌరసరఫరాలు శాఖ తరుపున మరియు తూనికలు కొలతలు వారు తరుపున ఎనఫోర్స్మెంట్ ను పెంచాలి.పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీలను నిరంతరం తనిఖీ చేయాలి. బ్లాక్ మార్కెటింగ్‌కు బియ్యం తరలకుండా నిఘా ఉంచి, అక్రమ రవాణా చేసేవారిపై '6ఏ' కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.పౌరసరఫరాలు, తూనికలు - కొలతల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత పటిష్టం చేయాలని జేసీ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారులు, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.


సీమ వార్త

తెలుగు దినపత్రిక

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4

శుక్రవారం 10 ఏప్రిల్ 2026


## స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో

# జిల్లా అగ్రగామి కావాలి





- స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లో భాగస్వామ్యం కోసం విద్యా
- వైద్య రంగాలలో ప్రగతి సాధించాలి
- జిల్లా మానవ వనరుల అభివృద్ధితో స్వర్ణాంధ్రకు బాటలు వేయాలి
- జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాలు సక్రమంగా అమలు పై ప్రత్యేక దృష్టి
- జిల్లా అవసరాలకు వీలుగా సురక్షిత తాగునీరు అందించేలా జల్ జీవన్ మిషన్, అమృత్ ప్రణాళికలు ఉండాలి
- 20 సూత్రాల కమిటీ ఛైర్మెన్ లంకా దినకర్
- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌లి
- కేంద్ర ప్రభుత్వ పథకాల లక్ష్యాలను చేరుకోవాలి
- అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

2



## జనం కోసం పనిచేసే....

# జర్నలిస్ట్‌లు ఆరోగ్యంగా ఉండాలి



....జర్నలిస్టుల మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతం

.....136 మందికి పైగా వైద్య పరీక్షలు

.....మీడియా ప్రతినిధులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్

......బిపి చెకప్ చేయించుకున్న జిల్లా కలెక్టర్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



2



# అనంతకు ఆశాదీపం ఫెర్రర్..!!

ఆర్డిటి వ్యవస్థాపక అధినేత స్వర్గీయ ఫాదర్ కు ఎమ్మెల్యే సురేంద్రబాబు ఘన నివాళి.

ఆ డ్యూటీకి ఎఫ్ సి ఆర్ ఏ సాధించింది కూటమి ప్రభుత్వమే....ఎమ్మెల్యే సురేంద్రబాబు



2



## పల్లె పల్లెలో పండుగల

# ఫెర్రర్ జయంతి..!!

....కొండ్రవారిపల్లిలో ఘనంగా ఫాదర్ ఫెర్రర్ జన్మదిన వేడుకలు

....ఫాదర్ విగ్రహానికి పూలమాలవేసిపూజలు నిర్వహించిన ప్రజలు

....ఫాదర్ ఫెర్రర్ జన్మదిన వేడుకలు వాడ వాడల ఘనంగా జరుపుకున్న కొండ్ర వారి పల్లి ప్రజలు

2





## పల్లె పల్లె లో పండుగ ల ఫెర్రర్ జయంతి..!!

నల్లమడ ఏప్రిల్ 9 సీమ వార్త.

నల్లమాడ మండలం కొండ్రవారిపల్లి లో ప్రాథమిక పాఠశాల ముందు ఫాదర్ ఫెర్రర్ విగ్రహానికి పూల మాలలు వేసి కాయ కర్పూరములకు సమర్పించి పూజలు చేసి అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు, హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులే మిన్న అని నమ్మి ఉమ్మడి అనంతపురం జిల్లాలో కరువు సీమలో ఆశల విత్తనం నాటి నాటిన మహా శిఖరం ఫాదర్ ఫెర్రర్ గారని, మానవతా మూర్తి పేదల పాలిట ఆశాజ్యోతి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ శృతి నివాళిలు,ఉమ్మడి అనంతపురం జిల్లాకు దేవుడని కరువు ప్రాంతమైన అనంతపురం జిల్లాకు విద్యా, వైద్యం వసతి ,పాఠశాలలు, చెక్ డ్యాములు, మామిడి తోటలు పెంపకం, రోడ్లు, నిత్యవసర వస్తువులు, బోర్లు తవ్వకం, తదితర ఎన్నో కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో దేవుడయ్యారని కొంగ్ర వారిపల్లి యందు ఎస్సీ కాలనీ, కొండ్రవారిపల్లి, ఆర్డిటి బీసీ కాలనీలో కేకులు కట్ చేయడం పూజలు నిర్వహించడం జరిగినదని, మారుమూల పల్లె లో ఆర్డిటి సంస్థ కొండవారిపల్లెలో దాదాపు 160 పక్క గృహాలు నిర్మించి ప్రజలకు ఇచ్చిందని రెండు కమ్యూనిటీ హాలులు, ఆవులు, గొర్రెలు, డ్రిప్పులు స్పింకర్లు పంపిణీ చేశారని ఫాదర్ ఫెర్రర్ గారి ఫ్యామిలీ కి మేము ఎంతో రుణపడి ఉన్నామని వారి చిత్రపటాలు పట్టుకొని ఫాదర్ ఫెర్రర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు అని ప్రజలు చిన్నారులు విద్యార్థులు పలకడం చాలా సంతోషకరమని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, అని మేటర్ దామోదర్, శ్రీనివాసులు, ఆర్డిటి మహిళ గ్రూప్ సభ్యులు చిన్నారులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు,

## జనం కోసం పనిచేసే....

## జర్నలిస్ట్‌లు ఆరోగ్యంగా ఉండాలి.

పుట్టపర్తి, ఏప్రిల్ 09: సీమ వార్త

అక్రిడిటేషన్ పొందిన మీడియా ప్రతినిధుల కోసం పుట్టపర్తిలోని ముస్లిం షాదీ ఖానాలో గురువారం నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఈ శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే స్వయంగా బీపీ పరీక్షలు చేయించుకుని, వైద్య ఏర్పాట్లను పరిశీలించారు.

లికలెక్టర్ గారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం పనిచేసే మీడియా మిత్రులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలనే ఉద్దేశంతో ఈ శిబిరం ఏర్పాటు చేశాం.గతంలో రెవెన్యూ సిబ్బందికి నిర్వహించినట్లుగానే, ఇప్పుడు జర్నలిస్టులకు ముందస్తు ఆరోగ్య జాగ్రత్తలపై (ౌతీవజవత్‌అజవ నమ్మశ్రీష్ట ఝుతీవ) అవగాహన కల్పించడం జరుగుతోంది.జర్నలిస్టులకు ఆరోగ్యంపై అవగాహన ఉంటే, అది సమాజంలో చైతన్యం తీసుకురావడానికి దోహదపడుతుంది.

**వైద్య సేవలు:..**

శిబిరంలో 136 మందికి పైగా జర్నలిస్టులకు ఈసీజీ, 2డి ఎఖో, లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్, విటమిన్ టెస్టులతో పాటు కార్డియాలజిస్ట్, ఆర్థోపెడిక్, న్యూరో ఫిజీషియన్ వంటి నిపుణులచే వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ భరత్ కుమార్ రెడ్డి, డిఎంహెచ్ఓ ఫైరోజా బేగం, డిసిహెచ్ఎస్ మధుసూదన్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. శిబిరాన్ని విజయవంతం చేసిన మీడియా మిత్రులకు డిఐపిఆర్ఓ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అనంతకు ఆశాదీపం ఫెర్రర్..!!

కళ్యాణదుర్గం ఏప్రిల్ 9 సీమవార్త

అనంతపురం కరువు జిల్లా పేదరిక నిర్మూలనలో ఆర్డిటి సంస్థ
జిల్లాలో 60 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న ఆర్డీటీ సంస్థకు ఎఫ్‌సీఆర్ఏ (ఖీజ=ూ) రెన్యూవల్ జరగడానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుందని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. ఆర్ డి టి సంస్థ వ్యవస్థాపక అధినేత స్వర్గీయ విన్సెంట్ ఫాదర్ ఫెర్రర్ 16వ జన్మదిన వేడుకలలో పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2021లో కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీ సంస్థకు ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ నిలిపివేసిందని, 2022లో అప్పటి వైసీపీ ప్రభుత్వం దీనిపై సరైన దృష్టి పెట్టలేదని విమర్శించారు. ఎన్నికలకు ముందు ఆర్డీటీ స్టేడియం సందర్శన సందర్భంగా సంస్థ ప్రతినిధి మాంచో ఫెర్రర్, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడును కలిసి సమస్యను వివరించగా, అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలంతా కలిసి మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి విషయం తీసుకెళ్లామని చెప్పారు. వారి ప్రత్యేక చొరవతో కేంద్ర మంత్రులు, రాష్ట్ర ఎంపీలతో ప్రత్యేక బృందం ఏర్పడి నిరంతరం పర్యవేక్షణ జరిపి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ పూర్తి అయ్యేలా చేశారని వెల్లడించారు. ఇందులో మంత్రి నారా లోకేష్ కీలక పాత్ర పోషించారని అన్నారు.

పేద ప్రజలు అనారోగ్యంతో ఆసుపత్రుల్లో ఇబ్బందులు పడకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పంపిన ప్రతి దరఖాస్తుకు ఆర్థిక సహాయం అందుతున్నదని ఎమ్మెల్యే తెలిపారు. లెటర్ ఆఫ్ క్రెడిట్ విధానం ద్వారా చికిత్స ఖర్చులను ప్రభుత్వం నేరుగా భరిస్తోందని చెప్పారు. అనంతరం ప్రజావేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, మండల పార్టీ అధ్యక్షులు, టీడీపీ సీనియర్ నాయకులు మరియు స్థానిక నాయకుల సమక్షంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 24 మంది బాధితులకు సుమారు రూ.30 లక్షల చెక్కులను పంపిణీ చేశారు

## అంగన్‌వాడీ టీచర్‌ను చెట్టుకు కట్టేసిన వైనం..

## తాళ్లతో చెట్టుకు కట్టి అవమానించిన గ్రామస్తులు...

**సంగారెడ్డి** : దామరగిద్ద గ్రామంలో అమానుషం..హెచ్‌బీఎం ఫైనాన్స్ పేరుతో అంగన్‌వాడీ టీచర్ వసంత కుమారి భర్త ప్రభాకర్ గ్రామంలోని పలువురి వద్ద డబ్బులు తీసుకొని పారిపోయాడు.. ..దీంతో అంగన్ వాడీ టీచర్ ను తాళ్లతో చెట్టుకు కట్టి గ్రామస్తులు అవమానించారు. ఘగనపై పోలీసులు విచారణ ప్రారంభించారు.

## మాచవరంలో మంచినీటి చలివేంద్రం ప్రారంభం

**మాచవరం** : మండల కేంద్రమైన మాచవరం కిరాణా మర్చంట్ బజార్లో గురువారం వివిధ గ్రామాల నుండి వచ్చే బాటసారులకు , స్థానికులకు మినరల్ వాటర్ కూలింగ్ చలివేం ద్రాన్ని గురువారం నిర్వాహకులు సూరే నాగేశ్వరరావు గురువారం ప్రారంభించారు. గత 30 సంవత్సరాలకు పైగా ఈ చలివేంద్రాన్ని సూరే వెంకట సుబ్బారావు కుమారులు సూర్య వెంకటేశ్వర్లు, సూరే నాగేశ్వరరావు సప్తగిరి ట్రేడర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ చలివేంద్రం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరేటి వెంకటేశ్వర్లు, రామయ్య, తీరం దాసు, శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు ఘనస్వాగతం

**కరీంనగర్ :** కరీంనగర్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, పుట్టా మధు, దాసరి మనోహర్ రెడ్డి, కోరుకంటి చందర్, సుంకె రవిశంకర్, బిగాల గణేష్, మాజీ ఎమ్మెల్సీలు నారదాసు లక్ష్మణరావు, బీఆర్ఎస్ నాయకులు తుల ఉమ, రాకేష్, కొండూరి రవీందర్ రావు తదితరులు హాజరయ్యారు. తరువాత కేటీఆర్ మరియు ఇతర బీఆర్ఎస్ నేతలు జగిత్యాలకు బయలుదేరారు.

# స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో జిల్లా అగ్రగామి కావాలి





(అనంతపురం.డెస్క్ -- సీమవార్త ):

వికసిత భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో అనంతపురం జిల్లా అగ్రగామిగా నిలవాలని 20 సూత్రాల కమిటీ ఛైర్మెన్ లంకా దినకర్ పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో వైద్య ఉ విద్యా శాఖ పరిధిలో, విబిజిరాంజి, అమృత్ 1.0, అమృత్ 2.0, జల్ జీవన్ మిషన్, పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్, పీఎం ధన్ ధాన్య కృషి యోజన, తదితర పథకలు, కార్యక్రమాల అమలుపై అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ లతో కలిసి అధికారులతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 20 సూత్రాల కార్యక్రమాల ( వికసిత్ భారత్ - స్వర్ణ ఆంధ్రప్రదేశ్ ) అమలు ఛైర్మెన్ లంకా దినకర్ సమీక్ష నిర్వహించారు. అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించి సమీక్ష సమావేశం వివరాలను ఛైర్మెన్ తెలిపారు.ఈ సందర్భంగా 20 సూత్రాల కమిటీ ఛైర్మెన్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ జిల్లాలో 2019 - 24 మధ్య ఉపాధి హామీ పనుల మెటీరియల్ కాంపోనెంట్ ఎంటైటిల్మెంట్ ఉ వాస్తవ వ్యయం మరియు నష్టపోయిన నిధులు లెక్కలు సమీక్షించడం జరగగా, లేబర్ వేతనాల వినియోగం మాత్రం పూర్తిగా 100 శాతం సాధించినట్లు లెక్కలు చూపారని, ఇప్పుడు కెవైసీ అప్లై చేస్తే ఎంత మంది తగ్గారు చూసుకోవాలని, నిజమైన వేతనదారులకు న్యాయం చేయడం, పని దినాలు 100 నుండి 125 కు పెంచడం, రైతులకు సకాలంలో కూలీలు అందుబాటులో ఉండడానికి 60 రోజులు మినహాయింపు ఇచ్చిన అనంతరం 125 రోజుల పని దినాలు అంటే మొత్తం 185 రోజులు కూలి దొరికే విధంగా కేంద్ర ప్రభుత్వం "వీబి --జీ రామ్ జీ " తేవడం జరిగిందని తెలిపారు.

అనంతపురం జిల్లాలో పీఎం మాతృవందన యోజన, జననీ సురక్షా యోజన (జేఎస్‌వై), జననీ శిశు సంరక్ష కార్యక్రమం, రాష్ట్రీయ కిశోర్ స్వస్త కార్యక్రమం (ఆర్కెఎస్కె), రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం (ఆర్బిఎస్కె), ఆయుష్మాన్ భారత్ - ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, ఎన్టీఆర్ వైద్య సేవ, తల్లికి వందనం, డొక్కా సీతమ్మ భోజన పథకం, పీఎం శ్రీ తదితర పథకాలతో పాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు సురక్షిత తాగునీటిని అందించే జల్ జీవన్ మిషన్ జిల్లాలో 100 శాతం 28,481 ప్రసవాలు ఆసుపత్రుల్లోనే జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి సొసైటి ద్వారా 1.64 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో 16 పడకలలో 2025 - 26 సంవత్సరానికి 12,232 సెషన్స్, ఎన్టీఆర్ వైద్యసేవ ఆధ్వర్యంలో 6 ప్రదేశాలలో 3,999 మందికి డయాలిసిస్ జరుగుతున్నాయని, గుంతకల్లుకు 9 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్లు ఉన్నాయన్నారు.

జిల్లాలో 2025 - 26 సంవత్సరానికి మొత్తం అన్నిరకాల పాఠశాలలు 2,406 లో 3,92,807 విద్యార్థులు ఎన్రోల్మెంట్ అయ్యింది, అందులో 1,724 ప్రభుత్వ పాఠశాలల్లో 1,95,233 మంది విద్యార్థులు ఉన్నారని అన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ - సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కింద 11.24 లక్షల నోట్ పుస్తకాలు, 17.86 లక్షల వర్క్ బుక్ మరియు టెక్స్ట్ పుస్తకాలు, 20 వేల ఆక్స్ఫర్డ్ ఇతర డిక్షనరీలు, విద్యార్థులకు బ్యాగ్, 1.99 లక్షల విద్యార్థులకు యూనిఫామ్ ,1.96 లక్షల షూలు, 1.41 లక్షల బెల్ట్ ల పంపిణీ, తదితర సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. పీఎం శ్రీ స్కూళ్లకు 9.19 కోట్లు మంజూరు కాగా, ఇందులో 7.28 కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లు, మిగిలిన 1.91 కోట్ల రూపాయల పనులు జరుగుతున్నట్లు అధికారులు తెలుపగా, త్వరగా పూర్తి చేయాలన్నారు. కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాలు (కెజిబివి) 22 పాఠశాలల్లో పేద విద్యార్థినులకు రూ. 35.74 కోట్ల రూపాయల కేటాయింపుల ద్వారా సమగ్ర రెసిడెన్షియల్ విద్య అందిస్తున్నట్లు వివరించారు., ప్రతి విద్యార్థినికి పోషక ఆహారం కోసం నెలకు రూ. 1600 ఖర్చు చేయడం జరుగుతుందని, ఉచితంగా నివాసం మరియు భోజనం వసతి సౌకర్యం కలిపిస్తూ వివిద రాగాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పీఎం పోషణ్ కార్యక్రమం నాణ్యమైన సన్న బియ్యంతో అమలవుతోందన్నారు. అనంతపురం కార్పొరేషన్ పరిధిలో అమృత్ 1.0 కింద చేపట్టిన పనులు పూర్తికావొస్తున్నాయని తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా పీఎం సూర్య ఘర్ పథకం అమల్లోనూ వేగం పెంచాలని అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు. జిల్లా భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సురక్షిత తాగునీరు అందించే విధంగా జల్ జీవన్ మిషన్, అమృత్ ప్రణాళికలు ఉండాలన్నారు.ఈ సందర్భంగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు జాగ్రత్తగా చేయాలని, ఆయా కేంద్ర ప్రభుత్వ పథకాల లక్ష్యాలను చేరుకోవాలన్నారుఅనంతరం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో వైద్య ఉ విద్యా శాఖ పరిధిలో, విబిజిరాంజి, అమృత్ 1.0, అమృత్ 2.0, జల్ జీవన్ మిషన్, పీఎం సూర్య ఘర్ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టిసారించామన్నారు.

# రేషన్ దందాపై దాగుడు మూతల విచారణ

**బియ్యం తూకంలో తరుగుపై సివిల్ సప్లయ్ ఎంక్వయిరీ**

**గల్లీలో మధ్యవర్తుల మంతనాలు.. విచారణ నీరుగార్చే ప్రయత్నాలు**

**కోల్ :** రామగుండం నగర పాలక సంస్థ 41వ డివిజన్ జవహర్ నగర్ లో గల ఓ రేషన్ దుకాణంలో బియ్యం తూకంలో తరుగు తీస్తున్నారన్న ఆరోపణలపై గురువారం సివిల్ సప్లయ్ అధికారులు విచారణ దాగుడుమూతలు విధంగా సాగింది. మధ్యాహ్నం రేషన్ దుకాణంకు వచ్చిన సివిల్ సప్లయ్ అధికారులు షాపులోని కాంటాను పరిశీలించారు. ఆ తర్వాత లీగల్ మెట్రాలజీకి సమాచారం అందించారు. అప్పటివరకు సివిల్ సప్లయ్ అధికారులు మాత్రం తామేం చేయలేమంటూ అక్కడే గల్లీలో కలియ తిరగడంతో విచారణను నీరుగార్చే ప్రయత్నం జరుగుతుందంటూ లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఒక్కో కార్డుదారుడికి తూకంలో 4 కిలోలు తరుగు తీస్తూ మోసం చేస్తున్నాడంటూ స్థానికులు సివిల్ సప్లయ్ అధికారులకు వివరించగా, లీగల్ మెట్రాలజీ అధికారులు వస్తేనే బయట పడుతుందనీ, అప్పటి వరకు ఇక్కడే వేచి ఉంటామని సర్దిచెప్పారు. కొద్దిసేపటికే రేషన్ డీలర్ల సంఘం నాయకులు, మధ్యవర్తులు చౌకధరల దుకాణం వద్దకు చేరుకొని అధికారులతో మంతనాలు సాగించారు. సుమారు 2 గంటల పాటు సాగిన విచారణ గందరగోళంకు దారితీసింది. అసలేం జరుగుతుందో తెలియని పరిస్థితిలో స్థానికులు, ఫిర్యాదుదారులు అయోమయంకు గురయ్యారు. పత్రికలో కథనం రావడంతో అప్రమత్తమై కాంటాను సరి చేసి ఉంటారని స్థానికులు ఆరోపించారు. విచారణకు వచ్చిన



సివిల్ సప్లయ్ అధికారులు కూడా ఏమి చేయాలో తెలియక ప్రక్కన గల్లీలోకి వెళ్లి ఓ ఇంటి వద్ద సేద తీరడం కనిపించింది. అప్పటికే మధ్యవర్తులతో డీలర్ తరపున వ్యక్తులు జరిపిన మంతనాలు కొలిక్కివచ్చినట్లు తెలిసింది. మధ్యవర్తుల మంతనాలు ఫలించినట్లు తెలుస్తోంది. దీంతో కలెక్టర్ స్వయంగా విచారణకు ఆదేశించాలని స్థానికులు పట్టుబట్టారు. లీగల్ మెట్రాలజీ సిబ్బంది రాకపోయేసరికి అందరూ ఇంటిదారి పట్టారు.

## విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి

**మధిర** : అక్షరమే ఆయుధంగా తెలంగాణ బిడ్డలు ప్రపంచంతో పోటీ పడేలా ఎదగాల న్నదే మా ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గురువారం మధిర నియోజకవర్గంలోని బోనకల్లులో అమ్మ ఫౌండేషన్ సౌజన్యంతో విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను అయన పంపిణీ చేసారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ విద్యా ర్థులు సులభంగా పాఠశాలకు చేరుకునేలా, వారి విద్యాభ్యాసానికి ఎటువంటి అంతరా యం కలగకుండా ముఖ్యంగా బాలికల విద్యకు ప్రాధాన్యత ఇస్తూ, వారి భవిష్యత్తును మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అంతరాలు లేని ఆదర్శ సమాజం కేవలం విద్యతోనే సాధ్యం. అందుకే రాష్ట్రంలో ఒకేసారి 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. అలాగే ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో 'తెలంగాణ పబ్లిక్ స్కూల్స్'ను అందుబాటులోకి తీసుకువస్తున్నామని అన్నారు. పేద బిడ్డలు ఆకలితో చదువుకు దూరం కాకూడదని జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తున్నాం. విద్యా రంగంలో మేము పెట్టే ప్రతి రూపాయి రేపటి తరాల ఉజ్వల భవిష్యత్తు కోసం చేసే గొప్ప పెట్టుబడని అన్నారు..

## డబుల్ బెడ్ రూమ్ పట్టాలు పంపిణీ చేసిన మంత్రి పొన్నం

**హైదరాబాద్** : కార్వాన్ ఎంకే ఎ కన్వెన్షన్ హాల్ లో బహుదూర్ పుర ,కార్వాన్ నియోజకవర్గాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు 2బీహెచ్కే పట్టాలు హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ పంపిణీ చేపారు మంత్రి మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం ఇళ్ల పట్టాలు పొందుతున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు. గతంలో చాలా సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూం లు అడిగారు.. మిగిలిపోయిన పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం లు అందిస్తున్నాం. మిగిలిన వారికి కూడా పట్టాలు పంపిణీ చేస్తాం. గత 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశాం..ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే ఎప్పుడైనా రేషన్ కార్డులు పంపిణీ జరుగుతాయి.. ఇది నిరంతర ప్రక్రియ. రేషన్ కార్డులు మాత్రమే కాకుండా తినడానికి యోగ్యమైన సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం. ఆర్థికంగా ప్రజల మీద భారం పడకుండా ఉచిత కరెంట్ తో పాటు ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం. ఇప్పటి వరకు 300 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేసి 10 వేల కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారు. మహిళలంతా మెప్మా సంఘాల్లో చేరాలి. ప్రభుత్వం మహిళా సంఘాలకు వేల కోట్లు లోన్లు ఇస్తుంది. హైదరాబాద్ లో గ్రామీణ ప్రాంతాల్లో కంటే మహిళా సంఘాల సభ్యులు తక్కువ ప్రతి ఒకరు మహిళా సంఘం లో చేరాలి..

## ముఖ్యమంత్రిని కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ , సభ్యులు

మడకశిర ఏప్రిల్ 9 సీమ వార్త



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ రాజు , సభ్యులు డాక్టర్ శ్రీనివాస మూర్తి , ఇతర సభ్యులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నీ గురువారం కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా బాలల సంక్షేమం, రక్షణ అభివృద్ధి అంశాలపై మార్గదర్శకాన్ని కోరారు. తమను చైర్మన్గా , సభ్యులుగా నియమించిన పట్ల ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పేదల పాలిట పెన్నిధి....ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్.

.... జయంతి కార్యక్రమంలో... మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి.



**గోరంట్ల ఏప్రిల్ 9 సీమ వార్త:** పేదల పాలిట పెన్నిధి లా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ నిలిచాడని కరువు ప్రాంతంలో ఎన్నో పేద కుటుంబాలను ఆదుకున్నాడని మాజీ ఎంపీపీ నిర్మల విద్యా ధరణి పేర్కొన్నారు. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని జీనం వాండ్లపల్లి వద్ద జరిగిన ప్రత్యేక కార్యక్రమాలు ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ సేవాస్ఫూర్తికి జోహార్లు అర్పిస్తున్నాను. అర్ధ శతాబ్దం క్రితం తెలుగునేలపై అడుగుపెట్టి రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆరంభించి, అనంత ప్రజల ఆశాజ్యోతిగా వెలుగొందారు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్. తెలుగు రాష్ట్రాల్లో ఆసుపత్రులు, విద్యాలయాలు, స్వయంసహాయక సంఘాలు, క్రీడామైదానాలు, నిరుపేదలకు పక్కా గృహాల నిర్మాణంతో ప్రగతి ప్రదాతగా నిలిచారు. ఈ ఏడాది ఫాదర్ ఫెర్రర్ జయంతి కానుకగా ఆర్డీటీకి ఎఫ్ సి ఆర్ ఎ అనుమతిని సాధించి, ప్రజలకు నిరంతరాయంగా ఆర్డీటీ సేవలు అందేలా కృషి చేసిన కూటమి ప్రభుత్వానికి నిమ్మల విద్యాధరణి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు . నిస్వార్థ సేవతో ప్రజల గుండెల్లో చిరకాలం జీవించి ఉండే ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ని స్మరిస్తూ నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లాంఛనాలతో స్వాతంత్ర సమరయోధునికి నివాళులు

మడకశిర ఏప్రిల్ 9 సీమ వార్త



మండలం పరిధిలోని మెలవాయి గ్రామం స్వాతంత్ర్య సమర యోధులు మెలవాయి గోవింద రెడ్డి అంత్య క్రియల్లో పాల్గొన్న మడకశిర ఆర్డిఓ టి ఆనంద్ కుమార్ , తహసీల్దార్ పి కళ్యాణ్ చక్రవర్తి, ఆర్ ఐ సోమశేఖర్ రెడ్డి, వీఆర్వో అనిత మడకశిర సీఐ సుబ్రహ్మణ్యం పోలీస్ సిబ్బంది ప్రభుత్వ అధికార లాంచనాలతో అంత్య క్రియలు పూర్తి చేయడమైనది.

## పోషణ పక్వాడ 8వ మాసోత్సవాలు



**లేపాక్షి సీమా వార్త ఏప్రిల్ 9 :** మండలంలో ఈనెల 9 నుండి మే 23 వరకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ మాస ఉత్సవాలను ప్రతి ఒక్క అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిం చేలాగా రోజు వారి కార్యక్రమాలు చేపట్టడం జరుగు తుందని ఐసిడిఎస్ అధికారులు తెలిపారు. పోషణ పక్వాడా కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం తల్లి, బిడ్డ పోషణపై అవగాహన కల్పించడం, జంక్ ఫుడ్ నివారించడంలో తీసుకోవాల్సినటువంటి జాగ్రత్తల గురించి తల్లులకు అవగాహన కల్పించడం అనేది జరుగుతుంది. అలాగే మొబైల్ స్క్రీన్ కి ఎక్కువ ఆడిట్ కాకోకుండా పిల్లల్ని ఆటపాటలతో నిమగ్నం అయ్యేలా చూసుకోవడం, లబ్ధిదారులందరిని భాగ్య స్వాములు చేసి పోషణ పక్వాడ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ప్రజలలోకి తీసుకెళ్లి ప్రోగ్రామ్ ను విజయవంతం చేయా లనీ అంగన్వాడి కార్య కర్తలకు ఐసిడిఎస్ అధికారులు సూచించారు.

## ఘనంగా ఫాదర్ ఫెర్రర్ 106 వ జయంతి వేడుకలు



**మడకశిర ఏప్రిల్ 9 సీమ వార్త:** మండల పరిధిలోని గుడ్డం పల్లి గ్రామంలో సి డి సి మెంబర్ నాగరాజు , గ్రామస్తులు ఆధ్వర్యంలో ఫాదర్ ఫెర్రర్ 106. వ జయంతి సందర్భంగా గురువారం కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కుంచితిగా ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్ లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్ , ఎల్ఐసి . హనుమంత రాయప్ప, డీలర్ నర్సి గౌడ్ . రాజశేఖర్ ,ఫీల్డ్ అసిస్టెంట్ రాజశేఖర్ , భూత్ ఇంచార్జ్. ఎల్ శివన్న. మెల్లవాయి గ్రామ నాగరాజు . ఆర్ డి టి . సంస్థకు చెందిన బ్రాహ్మణి . శివరాజ్, గుడ్డంపల్లి గ్రామ ప్రజలు పాల్గొని ఘనంగా జన్మదిన వేడుకలు చేయడం జరిగింది.

## రమణయ్య దశదిన కార్యక్రమంలో గుట్ట బాబు



**టి సుండుపల్లి ఏప్రిల్ 9 సీమ వార్త :** మండల పరిధిలోని చిన్న గొల్లపల్లి కు చెందిన ధరణికోట రమేష్ తండ్రి రమణయ్య చిత్రపటానికి నివాళులర్పించిన టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ కోడూరు అబ్జర్వర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు గుట్ట బాబు ఈ కార్యక్రమంలో సుబ్బ రామప్ప నాయుడు, వెంకటరమణ నాయుడు,సిద్ధం నాయుడు, పెద్ద సుబ్బయ్య, మొదలగువారు పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు పౌష్టికాహారం పంపిణీ



**లేపాక్షి సీమ వార్త ఏప్రిల్ 9 :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం మా తల్లి ఆశీస్సులతో గర్భవతుల ఆకలి తీర్చడం నా పూర్వజన్మ పుణ్యమే అని లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్, రామామణి చారిట బుల్ ట్రస్ట్ అధ్యక్షులు, సామాజిలా సేవకులు కరణం రమానందం అన్నారు. శుక్రవారం లేపాక్షి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిమిత్తం వచ్చిన గర్భవతులకు, వారి సహాయకులకు 60మందికి ఆయన పౌష్టికాహారం ఏర్పాటు చేయడం జరిగింది. మాతృమూర్తుల ఆకలి తీర్చడం తనకెంతో సంతోషంగా ఉందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశాలు గర్భిణి మహిళలతో పాటు , ఆయన మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

## రాధకృష్ణపై చర్యలు తీసుకోండి.



పెనుకొండ ఏఫ్రిల్ 9 సీమవార్త.

వీకెండ్ కామెంట్ బై ఆర్కే కార్యక్రమంలో అత్యంత అవమానకర దూషణలకు దిగిన ఏబీఎన్ రాధాకృష్ణపై చర్యలు తీసుకోవాలని గురువారం డిఎస్పి నర్సింగప్పకు శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్ఆర్సిపి ఇన్చార్జి ఉషశ్రీ చరణ్ వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలను వెన్నెముక లేని బ్యాచ్ గా అభివర్ణించడం అలాగే వారు ఏవైనా అసంబద్ధమైన వాక్యాలను నమ్మే వ్యక్తిగతంగా చూపించడం జరిగిందన్నారు. అంతేకాకుండా జగన్మోహన్ రెడ్డి మీ భార్యలో మీ భార్యను కారు అని చెప్తే గుడ్డిగా నమ్మేసి కట్టుకున్న దాన్ని చెల్లిగా భావించి పెళ్లి సంబంధాలు చూడడానికి కూడా విరవని వెన్నెముక లేని బ్యాచ్ వైసీపీలో తయారయిందనే విధంగా అత్యంత అవమానకరమైన వ్యాఖ్యలు చేయడం వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీయడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా మహిళలను అవమానకరంగా అసభ్యకరంగా అగౌరవంగా చూపించే విధంగా ఉందన్నారు. వ్యక్తి గౌరవం సామాజిక స్థాయిని దిగజార్చే విధంగా ఉన్నాయన్నారు.ఏబీఎన్ మేనేజ్మెంట్ పై చర్యలు తీసుకోవాలని డీఎస్పీకి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, పట్టణ కన్వీనర్ బోయ నరసింహ తదితర వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## జలధార జల హారతి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

– ఇరిగేషన్ ఏఈ భార్గవ్



అమరాపురం ఏప్రిల్ 9సీమవార్త

మండల పరిధిలోని హేమావతి, నిద్రగట్ట గ్రామపంచాయతీలలో గురువారం జలధార, జల హారతి కార్యక్రమంపై ఇరిగేషన్ ఏఈ భార్గవ్ ఆధ్వర్యంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఏ ఏ ప్రాంతాలలో ఫారం ఫండ్ నీటి కుంటలు తదితర కార్యక్రమాల ఏర్పాటు గురించి వివరించడంతోపాటు ప్రతిపాదనలను తయారు చేయడానికి స్థానిక చెరువు నీటి సంఘం మరియు రైతుల ద్వారా వివరాలను సేకరించారు. భూగర్భ జలాన్ని పెంపొందించడానికి ముఖ్యంగా నీటిని ఒడిసి పట్టి నీటి గుంతలను ఏర్పాటు చేస్తే భూగర్భ జలం పెరిగి తాగునీటికి సాగునీటికి అనుకూలంగా ఉంటుందని ఇరిగేషన్ ఏఈ భార్గవ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీవో శివన్న మాట్లాడుతూ ఉపాధి హామీకి అనుసంధానం చేసి రాబోవు వంద రోజుల్లో, ఏ ఏ పనులు అయితే గుర్తించి మంజూరుకు పంపించి తక్షణమే మంజూరు పొందిన తర్వాత 80 రోజుల్లో పనులు పూర్తి చేసి భూగర్భ జలం పెంపునకు కృషి చేయాలని వర్షపు ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టి భూగర్భజలం పెరగడానికి కృషి చేయాలని గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేఈ ఈరన్న టెక్నికల్ అసిస్టెంట్లు సుకూర్, పంచాయతీ కార్యదర్శి ఈరన్న ఫీల్డ్ అసిస్టెంట్లు చంద్ర ,గౌడ రంగప్ప, ఎర్రగుంటప్ప, చెరువు సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు టిడిపి పంచాయతీ కన్వీనర్ తిప్పజ్జ, నరసింహస్వామి మరియు ,సిబ్బంది స్థానిక నాయకులు రైతులు గ్రామసభలో పాల్గొన్నారు.

## ఘనంగా ఫెర్రర్ 106వ జయంతి వేడుకలు.



పెనుకొండ ఏఫ్రిల్ 9 సీమవార్త.

మండలంలోని ఇస్లాపురంలో ఆర్డీటి పాఠశాలలో గురువారం ఫెర్రర్ 106 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి కన్వీనర్ శ్రీరాములు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో డా.ఆర్డీటి ఫెర్రర్ చేసిన సేవలు ఎప్పటికి మరవలేనివన్నారు.ఆర్డీటి సంస్థ ద్వారా విద్య,వైద్యం,ఉపాధి వంటి అనేక సేవాకార్యక్రమాలు ప్రజలకు అందించారన్నారు.ఆరు సంవత్సరాలుగా సంస్థ రెన్యూవల్ లేక ఇబ్బందులు పడుతున్నప్పటికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఆర్డిటి సంస్థకు తిరిగి జీవం పోసారన్నారు దీంతో సంస్థ సేవా కార్యక్రమాలు గ్రామ గ్రామాన తిరిగి ప్రారంభమయ్యాయని తెలియజేశారు కార్యక్రమంలో కౌన్సీలర్ గీతహనుమంతు, కూటమినాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనగణన శిక్షణ తరగతులు ప్రారంభం.



**పెనుకొండ ఏప్రిల్ 9 సీమ వార్త.** పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం తహసీల్దార్ స్వాతి అధ్యక్షతన జన గణన తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు ఈ నెల 9 నుండి 11వ తేదీ వరకు ఉంటాయన్నారు. శిక్షణ తరగతులకు మాస్టర్ ట్రైనర్లుగా రఘునాథ్ కేశప్పలు వ్యవహరించుచున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి ,ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోటా పోటీగా సాగిన వాహన పార్కింగ్ వేలంపాట

---- రూ. 36.51 లక్షలకు దక్కించు కున్న సైపుల్ల

----సంత వేలం పాటను రూ. 3 లక్ష లకు దక్కించుకున్న నయాజ్

లేపాక్షి సీమ వార్త ఏప్రిల్ 9 :



లేపాక్షి మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం లో గురువారం ఎంపీడీవో, శ్రీనివాసులు పర్యవేక్షణలో వాహన పార్కింగ్ సంత వేలంపాటను బహిరంగ వేలం వేయడం జరిగింది. ఈ వేలం పాటలో వాహన పార్కింగ్ వేలంపాట కొరకు 10 మంది, సంత వేలం కొరకు 5 మంది పాల్గొన్నారు వాహన పార్కింగ్ వేలం హోరా హోరీ.. పోటాపోటీగా.. ఉత్కంఠతగా కొనసాగింది. చివరకు సైపుల్ల రూ. 36.51 లక్షలకు వేలంపాటను సొంతం చేసుకోవడం జరిగింది. అలాగే వారపు సంత వేలం నిర్వహించగా ఇందులో నయాజ్ రూ. 3లక్షలకు వేలంలో కైవసం చేసుకోవడం జరిగింది. వాహన వేలం పాట హోరా హోరీ సాగడంతో అత్యధిక ధర పలికినట్లు అధికారులు తెలిపారు. సంవత్సరం కాలం పాటు వాహన పార్కింగ్ వసూలు చేసుకుని అవకాశం కల్పించడం జరుగుతుందని వివరించారు. వేలంపాట సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఎస్సై నరేంద్ర ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో లేపాక్షి తెలుగుదేశం మండల అధ్యక్షులు అభిలాష్, పంచాయతీ కార్యదర్శులు నాగరాజ్, విజయ్ కృష్ణ, వేలంపాటదారులు పాల్గొన్నారు.

## పిన్నేపల్లి లో...ఫాదర్ విన్సెంట్ ఫెరర్రర్ 106 జయంతి వేడుకలు

యాడికి ఏప్రిల్ 9 సీమ వార్త




అనంత జిల్లా ప్రజలు బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి ఫాదర్ విన్సెంట్ ఫెరార్ =ఙ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 1920 ఏప్రిల్ 9 న స్పెయిన్ లోని బోర్సిలోనాలో జన్మించాడు కరువు ప్రాంతమైన అనంతపురం జిల్లా లో నిరుపేదలను గుర్తించి విద్య వైద్యం గృహ నిర్మాణం లాంటి ఎన్నో కార్యక్రమాలు ద్వారా సేవలందించిన మహనీయులకు గ్రామస్తుల అందరి తరపున జన్మదిన శు భాకాంక్షలు కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఎమ్మార్పీఎస్ తాడిపత్రి నియోజకవర్గ కన్వీనర్ దేవరాజ్ ఎమ్మార్పీఎస్ యాడికి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మురళి పాస్టర్ గణేష్ ఆర్డిటి స్కూల్ టీచర్ స్రవంతిఆశావర్కర్ విజయలక్ష్మి శివకృష్ణ, మస్తాన్, సూర్యనారాయణ, ఈరన్న,పుల్లన,భార్గవ గ్రామ మహిళలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనగణ సర్వే ప్రతిష్టాత్మకంగా చేయండి

– తహసిల్దార్లక్ష్మీనరసింహం

అమరాపురం ఏప్రిల్ 9 సీమవార్త



మండల కేంద్రంలో ఉన్న డిఆర్డిఏ వెలుగు సమావేశ భవనంలో జనగణ శిక్షణ తరగతులను తహశీల్దార్ లక్ష్మీనరసింహం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ లక్ష్మీనరసింహం మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులను మూడు రోజుల పాటు జరుగుతాయని ఆయన తెలియజేశారు. ఈ శిక్షణ తరగతులు ప్రత్యేక అద్యపకులు ఉంటారని ఆయన సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి క్షుణ్ణంగా ఇంటి వివరాలు తెలుసుకొని జనగణ సర్వేను ప్రతిష్టాత్మకంగా చేయాలని ఆయన సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ విన్సెంట్ పాల్, ప్రత్యేక శిక్షణ దారులు ఎంజేరప్ప, వీఆర్వోలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ మహా శిక్షణ తరగతులు....

**తనకల్లు, ఏప్రిల్ 9 సీమ వార్త న్యూస్...**

తనకల్లు మండలంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ మహా శిక్షణ అభియాన్ 2026 కార్యక్రమం ఈరోజు స్థానిక పీవీకే ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు బాబు రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింతా శరత్ కుమార్ రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చింతా శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా 18 కోట్లకు పైగా సభ్యత్వంతో నిలిచిందని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను కార్యకర్తలకు చేరవేసే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అందులో భాగంగానే ఈ శిక్షణ కార్యక్రమాన్ని తనకల్లు మండలంలో నిర్వహించినట్లు తెలిపారు. అలాగే, దేశ సేవలో బీజేపీ 47 సంవత్సరాలుగా నిరంతరం పనిచేస్తుందని, నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 11 సంవత్సరాలుగా పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. "సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్" అనే లక్ష్యంతో పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. 2019 నుంచి అంత్యోదయ పథకం ద్వారా పేద ప్రజలకు ఉచిత బియ్యం అందిస్తున్నారని, రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా సంవత్సరానికి రూ.6000 ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా రైతులకు ఎరువులను సబ్సిడీ ధరలకు అందిస్తున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మండల అధ్యక్షుడు బాబు రెడ్డి ప్రధాన కార్యదర్శి పసుపులేటి సురేంద్ర జిల్లా



నాయకులు లచ్చప్ప నరెష్ చలపతి ఆంజనేయులు కార్యదర్శి జయశంకర్ రెడ్డి ఓబీసీ మోక్ష మండల అధ్యక్షుడు గణేష్ జానకి నర్సారెడ్డి కిష్టయ్య రసూలు వెంకటేశుకార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనిల్ యాదవ్ కు.. యువజన సంఘ పగ్గాలు.









**..... మండల అధ్యక్షునిగా అనిల్ యాదవ్, కార్యదర్శులుగా దేవల చెరువు రమేష్ యాదవ్, సింగిరెడ్డిపల్లి శ్రీకాంత్ యాదవ్.**

**గోరంత ఏప్రిల్ 9 సీమ వార్త.**

అఖిల భారతీయ యాదవ మహాసభ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు జి లక్ష్మీనరసప్ప యాదవ్,అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి దేవ నరసింహప్ప యాదవ్ ఆధ్వర్యంలో గోరంట్ల మండల యాదవ సంఘ యువజన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గోరంట్ల మండల అఖిల భారత యాదవ యువజన అధ్యక్షునిగా గొల్లపల్లి గ్రామం జి.అనిల్ కుమార్ యాదవ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది యాదవ యువజన సంఘము ఉపాధ్యక్షులు--+ గణేష్ బాబు-ఖాజాపురం,యువజన సంఘము కార్యదర్శి--+ శ్రీకాంత్ యాదవ్-సింగిరెడ్డి పల్లి,యావజన సంఘము కార్యదర్శి-
రమేష్ యాదవ్-దేవుళచెరువు,యువజన సంఘము కార్యదర్శి--+ బాలాజి యాదవ్-కొత్తపల్లి,యాదవ సంఘము సోషల్ మీడియా ఇంచార్జి--+ రామాంజినేయులు -మలసముద్రం,యువజన సంఘముఆర్గనైజషన్ సెక్రటరీ--+ శ్రీనివాస్ యాదవ్-గంగంపల్లి, యువజన ప్రచార కార్యదర్శి--+ రాఘవ యాదవ్-ఖాజాపురం

# వైకాపా ఆధ్వర్యంలో సర్పంచ్ నాగవేణి జితేంద్ర కు ఘన సన్మానం

**అమరాపురం ఏప్రిల్ 9 సీమవార్త**

మండల పరిధిలోని వలస గ్రామంలోస్థానిక సర్పంచ్ నాగవేణి జితేంద్రకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా వైకాపా రాష్ట్ర బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు మాట్లాడుతూ వైకాపా తరపున నిలిచిన నాగవేణి జితేంద్రను సర్పంచ్ గా ఎన్నుకోవడం జరిగిందని అయితే జితేంద్ర సర్పంచ్ గా కాకుండా ప్రజా సేవకుడిగా పనిచేయడంతో ప్రజల మన్ననలను పొందారని ఈ సందర్భంగా కొనియాడారు. నిధుల కొరత ఉన్న కూడా ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంతో పనిచేశారని భవిష్యత్తులో కూడా వైకాపా బలపరిచే అభ్యర్థిని సర్పంచ్ గా ఎన్నుకోవాలని ఆయన సూచించారు. పంచాయతీ వైకాపా కన్వీనర్ నాగేంద్రప్ప మాట్లాడుతూ గతంలో ఎంతోమంది సర్పంచులను ఎన్నుకున్నామని కాని చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికి తగినటువంటి గుర్తింపునిస్తూ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరిస్తూ ఐదు సంవత్సరాలు సర్పంచ్ పదవికాలాన్ని తన సొంత పనిగా విధులను నిర్వచించినటువంటి ఏకైక సర్పంచ్ నాగవేణి హితేంద్ర ని కొనియాడారు. జితేంద్ర మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని మీ అభిమానాన్ని ఎప్పుడు మర్చిపోనని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ వైకాపా అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న ,వైకాపా మండల కన్వీనర్ శ్రీ లోక్నాథ్, నాగేంద్రప్ప, సీనియర్ నాయకులు ప్రసాద్



ఆటో తిప్పయ్య, హలుకూరు రామ్మూర్తి మను, యువ నాయకుడు మల్లికార్జున రంగప్ప, రామచంద్రప్ప, లాయర్ బసప్ప మరియు స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన నాయకులు చిలకం మధుసూదన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు.

**ధర్మవరం ఏప్రియల్ 09, సీమ వార్త :**

ధర్మవరం పట్టణములోని జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ కార్యాలయంలో కేకు కట్ చేసి చిలకం మధుసూదన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కొత్తపేట సర్కిల్, గవర్నమెంట్ ఆసుపత్రి పక్కన అన్నా క్యాంటీన్ నందు కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ముందుగా డిష్ రాజు, సంకు అఖిల్, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తల మధ్యన కేకు కట్ చేశారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రి నందు డిష్ రాజు ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి పక్కన అన్నా క్యాంటీన్ నందు అడ్డగిరి శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ప్రజలకు ఉచిత అన్నదానమును నిర్వహించారు. కొత్తపేట



శిరిడి సాయి ఆలయంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు కోటిరెడ్డి రాజారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ, చిలకం మధుసూదన్ రెడ్డి సేవా దృక్పథంతో ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని, వారి స్ఫూర్తితోనే ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని వారు తెలిపారు,



సమాజంలో సేవాభావం పెంపొందించడంలో వారి పాత్ర ఎంతో గొప్పదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జనగణన శిక్షణా తరగతుల ప్రారంభం

**టి.సుండుపల్లి, ఏప్రిల్ 9 సీమ వార్త**

మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 2026--27 భారత జనగణన ఇండ్ల గణనపై ఎన్యుమరేటర్లకు శిక్షణా తరగతులను తహసీల్దార్ లక్షుమమ్మ ప్రారంభించారు. సుండుపల్లి, వీరబల్లి మండలాలకు కలిపి నాలుగు బ్యాచులుగా శిక్షణ నిర్వహిస్తున్నారు. కడప నుండి వచ్చిన రీసోర్స్ పర్సన్స్ సన్నావుల, జమీల్ గణన విధానాలను వివరించారు. ప్రతి కుటుంబ సభ్యులను, వలస వెళ్లిన వారిని కూడా నమోదు చేయాలని తహసీల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వినీత్ కుమార్ రెడ్డి, ఏఎస్ఓ రమేష్ రాజు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జ్యోతిర్మయి, విఆర్‌వోలు, విలేజ్ సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది, వీఆర్ఏలు పాల్గొన్నారు.



## ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య.

**పెనుకొండ ఏప్రిల్ 9 సీమ వార్త.**



మండలంలోని గొల్లపల్లిలో పాలూరు బోయ అనూష (23) అనే వివాహిత గురువారం ఇంటిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై రాజేష్ తెలిపారు .ఆయన తెలిపిన వివరాల మేరకు మృతురాలిది దుద్దేబండ గత ఏడు నెలల క్రితం గొల్లపల్లి కి చెందిన బోయ రాజేష్ కు ఇచ్చి వివాహం చేశారన్నారు.అయితే పెళ్ళి సమయంలో కట్నంగా 8 తులాలు బంగారు ఇస్తామని చెప్పి 2.8తులాలు ఇచ్చారన్నారు.మిగిలిన.4.2 తులాలు రెండు సంవత్సరాలలో ఇవ్వాలని ఒప్పందం జరిగిందన్నారు.అయితే ఒప్పందం ప్రకారం మిగిలిన బంగారం ఇవ్వక పోగ భర్త రాజేష్,మామ రామాంజనేయులు,అత్త జయలక్ష్మి మానసికంగా,శారీరకంగా వేధింపులకు గురి చేసేవారన్నారు.ఈ క్రమంలో మృతురాలు వేధింపులకు తట్టుకోలేక భర్త ఇంటిలోనే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతురాలు భర్త ,అత్తమామలపై కేసులు నమోదు చేసినట్లు తెలియజేశారు.

## గిరిజన ప్రాంతాల్లో బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి.

**నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.**



**ధర్మవరం ఏప్రియల్ 09,సీమ వార్త :**

గిరిజన ప్రాంతాల్లో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు అంకితభావంతో పనిచేయాలని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో బీజేపీ జిల్లా ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన వడిత్యా నందా నాయక్ హరీష్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నందా నాయక్ హరీష్ బాబు ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. హరీష్ బాబు మాట్లాడుతూ,.. జిల్లావ్యాప్తంగా ఉన్న గిరిజన ప్రాంతాల్లో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. కేంద్ర ప్రభుత్వం గిరిజనుల కోసం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఇంటికీ వివరించాలి. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం గెలుపునకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. వడిత్యా నందా నాయక్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో జిల్లా ఎస్టీ మోర్చా ఉపాధ్యక్ష పదవిని అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, గిరిజన ప్రాంతాల్లో బీజేపీ జెండా ఎగురవేసేందుకు శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రూరల్ అధ్యక్షుడు గొట్లూరు చంద్ర,పోతుల నాగేపల్లిలక్ష్మీనారాయణ, సోమ్లా నాయక్, తదితరలు పాల్గొన్నారు.

## తాళం వేసి వెళ్లిపోయిన సచివాలయ అధికారులు!



**అమరాపురం ఏప్రిల్9 సీమవార్త**

మండల పరిధిలోని' బసవనపల్లి గ్రామ సచివాలయం తాళం వేసిన దుస్థితి నెలకొని ఉండడంతో పనుల నిమిత్తము వచ్చే ప్రజలు తీవ ఇబ్బందులు పడిన సంఘటన చోటుచేసుకుంది .మండలంలో అమరాపురం, హేమావతి, తర్వాత మేజర్ పంచాయతీ బసవనపల్లి.ఈ పంచాయతీ పరిధిలో సుమారు 7 గ్రామాలు కలవు. సమస్యలుఎటు నుంచి ఎటు వస్తాయో తెలియదు కానీ బసవనపల్లి పంచాయతీ కేంద్రంలో ఉన్న సచివాలయానికి చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామస్తులు వచ్చి వెనుదిరిగి వెళ్ళిపోతున్న సరే అధికారులు మాత్రం సమయానికి రాకపోవడంతో పాటు కార్యాలయాన్ని తెరచకుండా తాళం వేసుకొని వెళ్లిపోవడం చూసి చాలా బాధతో ప్రజలు వెనుదిరుగాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శి కానీ లేదా ఎంపీడీవో గాని చొరవ తీసుకొని ప్రతిరోజు ఓ ఉద్యోగి అయినా కార్యాలయంలో అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు ఆవేదనని తెలిపారు. కార్యాలయానికి వస్తే తాళం దర్శమిస్తుంటే అసలు ఎవరికి చెప్పాలో తెలియక ఉన్న సమస్యలు అలాగే ఉంటాయి. సమయము వృధా అవుతుందని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా మండల ఉన్నతాధికారులు చొరవ తీసుకొని ప్రతి రోజు కార్యాలయం తెరిచి ఉండేటట్లు చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.

## వైయస్సార్సీపి ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గోవింద నాయక్

**గుంతకల్ ఏప్రిల్ 9 సీమా వార్త**



వైస్సార్సీపీ ఎస్టి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గోవింద నాయక్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను నియమించిన వైస్సార్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైస్ జగన్మోహన్ రెడ్డి గారికి రాయలసీమ జోనల్ ఇంచార్జ్ మిథెన్ రెడ్డి గారికి గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త మాజీ శాసన సభ్యులు వై.వెంకటరామిరెడ్డి అన్న గారికి, జిల్లా అధ్యక్షులు అనంత వెనకటరామిరెడ్డి గారికి, ఎమ్మెల్సీ శివరామి రెడ్డి గారికి, రాష్ట్ర అధ్యక్షులు ఎస్టీ సెల్ సురేంద్ర గారికి , జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి వై.నైరుతి రెడ్డి గారికి గుంతకల్ నియోజకవర్గం యువ నాయకుడు మంజునాథ్ రెడ్డి అన్న గారికి మరియు అనుబంధ విభాగల నాయకులు, మరియు నాతోటి పార్టీ కార్యకర్తలకు ప్రజా ప్రతినిధులకు నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు, మరియు నాపై నమ్మకం నుంచి నాకు ఇచ్చిన పదవికి పూర్తిస్థాయి న్యాయం చేస్తానని తెలియజేస్తునని తెలియజేశారు.

## జనగణన దేశ అభివృద్ధికి మూలం.. ఆర్డీవో, ప్రత్యేక అధికారి సూర్యనారాయణ రెడ్డి

**ధర్మవరం రూరల్ ఏప్రిల్ 09 సీమవార్త :**



క్రమబద్ధమైన, ఖచ్చితమైన జనాభా సేకరణ దేశాభివృద్ధికి కీలకమని ధర్మవరం ఆర్డీవో ,ధర్మవరం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ సూర్య నారాయణరెడ్డి తెలిపారు. జనగణన 2027 లో భాగంగా ఎన్నుమురేటర్లు, సూపర్వైజర్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ధర్మవరం పురపాలక సంఘం కౌన్సిల్ హాల్ నందు ప్రారంభించారు. అనంతరం ఆర్డీవో సూర్యనారాయణ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య మాట్లాడుతూ 2021 లో చేపట్టవలసిన జనాభా సేకరణ కోవిడ్ కారణంగా ఇప్పుడు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొంటున్న మీరు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తదుపరి మే నెల లో జరిగే ఇండ్ల గణన , ఫిబ్రవరి 2027లో జరిగే జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి క్రమశిక్షణతో హాజరై ప్రతి విషయాన్ని అవగాహన చేసుకుని సక్రమంగా జన గణన చేపట్టి దేశ నిర్మాణంలో మనమందరం భాగస్వాములు అవుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లుగా ఉపాధ్యాయులు సానే రవీందర్ రెడ్డి, అమానుల్లా, నాగభూషణ లు పాల్గొన్నారు.

## ఏబీఎన్ ఛానల్ రాధాకృష్ణపై కేసు నమోదు చేయండి.. వైఎస్ఆర్సిపి నాయకులు



**ధర్మవరం రూరల్ ఏప్రిల్ 09 సీమవార్త ;** ఏబీఎన్ ఛానల్ రాధాకృష్ణపై కేసు నమోదు చేయాలని కోరుతూ వైఎస్ఆర్సిపి నాయకులు, మహిళలు వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలను కించపరిచేలా తన సొంత ఛానల్ ఏబీఎన్ లో ప్రసారాలు చేయడంపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మీడియాను అడ్డం పెట్టుకొని ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్న ఏబీఎన్ రాధాకృష్ణ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఏప్రిల్ నాలుగవ తేదీన ఏబిఎన్ లో ప్రసారమైన వీకెండ్ కామెంట్ బై ఆర్కే అనే కార్యక్రమంలో చేసిన అత్యంత అవమానకర దూషణాత్మక అసత్య దురుద్దేశక పూర్వక వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలు ప్రసారం కాగా, వాటిని యూట్యూబ్వంటి సామాజిక మాధ్యమం లో చూడడం ద్వారా మాకు తెలిసిందని తెలిపారు. సదరు కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకొని పూర్తిగా ఆధార రహితమైన అసత్యమైన వాక్యాలు చేయబడ్డాయని తెలిపారు. ఈ ప్రసారం బాధ్యతాయుతమైన జర్నలిజం ప్రమాణాలకు విరుద్ధంగా ఉంది అని ప్రజల్లో తప్పుదారి పట్టించే విధంగా, వ్యక్తుల గౌరవాన్ని దెబ్బతీయడానికి ఉద్దేశపూర్వకంగా రూపొందించబడిందని వారు మండిపడ్డారు. వైయస్సార్ పార్టీ లోనినాయకులు ,కార్యకర్తలను వెన్నెముక లేని బ్యాచ్గా అభివర్ణించడం సరికాదు అని తెలిపారు. అంతేకాకుండా వ్యక్తిగతంగా గౌరవాన్ని తీవ్రంగా దెబ్బతీయడం జరిగిందని తెలిపారు. ప్రత్యేకంగా మహిళలను అవమానకరంగా ,అసభ్యంగా, అగౌరకంగా చూపించే విధంగా ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధమైన వాక్యాలు పూర్తిగా అసత్యమైనవని ఆధార రహితమైనవని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## బదిలీగా వెళుతున్న 16 మందికి ఘనంగా సన్మానం. వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్



**ధర్మవరం రూరల్ ఏప్రిల్ 09 సీమవార్త :**

పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు 16 మందికి బదిలీలు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ ఆదేశాల మేరకు 16 మందిని రిలీవ్ చేయడంతో పాటు, వారి సేవలను గుర్తించి, వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్, ఎస్సై ఉమాదేవి అభినందన శుభాకాంక్షలు తెలుపుతూ వారికి ఘనంగా సన్మానించారు. తదుపరి బదిలీ నియామక పత్రాలను పంపిణీ చేశారు. 16 మంది వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు వివిధ రకాలుగా సేవలు అందించడం పట్ల వారందరినీ కూడా సీఐ , ఎస్సై ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా టూ టౌన్ పోలీస్ స్టేషన్లో సీఐ రెడ్డప్ప ఆధ్వర్యంలో 11 మంది జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బదిలీ కావడం జరిగింది. వీరందరికీ కూడా వీరు చేసిన సేవలను గుర్తించి ఘనంగా సన్మానించి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి రూరల్ పోలీస్ స్టేషన్లో రూరల్ సీఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో 8 మంది బదిలీ కాగా వారు చేసిన సేవలను గుర్తించి, వారిని ఘనంగా సన్మానించి బదిలీ నియామక పత్రాలను పంపిణీ చేశారు.

## చౌక డిపోను ఆకస్మికంగా తనకి చేసిన ఆర్డిఓ ఆనందకుమార్




**మడకశిర ఏప్రిల్ 9 సీమ వార్త** :నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండల కేంద్రంలో ఆకస్మిక తనిఖీలో భాగంగా గుడిబండ షాప్.1260002 గ్రామంలోని రేషన్ షాపును తనిఖీ నిర్వహించిన రెవిన్యూ డివిజన్ ఆఫీసర్ టి ఆనంద్ కుమార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేషన్ డీలర్ తో అధికారులు మాట్లాడుతూ ప్రస్తుత స్టాకు నిలువ ఎటువంటి తేడాలు ఉన్న చర్యలు చేపడతామని ప్రజలకు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందిస్తున్న సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని డీలర్ కు తెలియజేశారు.

# గుంతకల్లు లో మైనర్ బాలికకు నిఖా జరిగిందనే ఆరోపణలు

- అధికారుల హెచ్చరికలను పట్టించుకోలేదా? చట్ట అమలుపై ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి
- నిఖా నిర్వహించిన వారు ఖాజీలా? నాయబ్ ఖాజీలా? స్పష్టత లేక వివాదం మరింత ముదురుతోంది

**గుంతకల్లు, ఏప్రిల్ 09 సీమా వార్త**

గుంతకల్లు ప్రాంతంలో మైనర్ బాలికకు వివాహం నిర్వహించబడినట్లు వచ్చిన సమాచారం స్థానికంగా చర్చకు దారి తీసింది. చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపు వయస్సు గల బాలికలకు వివాహం అనుమతించబడదని తెలిసినప్పటికీ, ఆ నియమాలను విస్మరించి నిఖా జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.స్థానిక సమాచారం ప్రకారం, పట్టణ పరిధిలోని ఒక ప్రార్థనా స్థలంలో ఈ నెల 8న ఈ వివాహం జరిగినట్లు చెబుతున్నారు. గుంతకల్లు పట్టణానికి చెందిన బాలికకు సమీప మండలానికి చెందిన యువకుడితో నిఖా నిర్వహించబడినట్లు తెలుస్తోంది. బాలిక వయస్సు సంబంధిత పత్రాలలో నమోదు అయి ఉన్నప్పటికీ, వాటిని పరిగణనలోకి తీసుకోలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఇదే వివాహానికి సంబంధించి గతంలో కూడా అధికారుల దృష్టికి విషయం వచ్చినట్లు సమాచారం. ఒక సందర్భంలో కార్యక్రమాన్ని అడ్డుకుని, తల్లిదండ్రులకు చట్టపరమైన మార్గదర్శకాలు వివరించినట్లు తెలుస్తోంది. అనంతరం కూడా మరోసారి అధికారులు జోక్యం చేసుకుని, ఇలాంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించినట్లు తెలిసింది.
అయితే, ఈ సూచనల అనంతరం కూడా నిఖా జరగడం




గమనార్హంగా మారింది. దీంతో అధికారుల చర్యల ప్రభావంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.
ఇక ఈ కార్యక్రమాన్ని ఎవరు నిర్వహించారు అనే అంశంపై స్పష్టత రాలేదు. అధికారిక బాధ్యత కలిగిన వ్యక్తులే ఈ ప్రక్రియలో పాల్గొన్నారా? లేక ఇతరులు నిర్వహించారా? అనే విషయాలు విచారణలో బయటపడాల్సి ఉంది. ముఖ్యంగా వయస్సు నిర్ధారణ విధానాలు పాటించబడాయా లేదా అన్నదానిపై దృష్టి సారిస్తున్నారు.ఇదిలా ఉండగా, ఈ ఘటనపై పోలీస్ శాఖ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశమున్నట్లు తెలుస్తోంది.బాల్య వివాహాల నివారణకు సంబంధిత శాఖలు మరింత సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.
గుంతకల్లు ప్రాంతంలో మైనర్ బాలికకు వివాహం నిర్వహించబడినట్లు వచ్చిన సమాచారం స్థానికంగా చర్చకు దారి తీసింది. చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపు వయస్సు గల బాలికలకు వివాహం అనుమతించబడదని తెలిసినప్పటికీ, ఆ నియమాలను విస్మరించి నిఖా జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.స్థానిక సమాచారం ప్రకారం, పట్టణ పరిధిలోని ఒక ప్రార్థనా స్థలంలో ఈ నెల 8న ఈ వివాహం జరిగినట్లు చెబుతున్నారు. గుంతకల్లు పట్టణానికి చెందిన బాలికకు సమీప మండలానికి చెందిన యువకుడితో నిఖా నిర్వహించబడినట్లు తెలుస్తోంది. బాలిక వయస్సు సంబంధిత పత్రాలలో నమోదు అయి ఉన్నప్పటికీ, వాటిని పరిగణనలోకి తీసుకోలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఇదే వివాహానికి సంబంధించి గతంలో కూడా అధికారుల దృష్టికి విషయం వచ్చినట్లు సమాచారం. ఒక సందర్భంలో కార్యక్రమాన్ని అడ్డుకుని, తల్లిదండ్రులకు చట్టపరమైన మార్గదర్శకాలు వివరించినట్లు తెలుస్తోంది. అనంతరం కూడా మరోసారి అధికారులు జోక్యం చేసుకుని, ఇలాంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించినట్లు తెలిసింది.అయితే, ఈ సూచనల అనంతరం కూడా నిఖా జరగడం గమనార్హంగా మారింది. దీంతో అధికారుల చర్యల ప్రభావంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఇక ఈ కార్యక్రమాన్ని ఎవరు నిర్వహించారు అనే అంశంపై స్పష్టత రాలేదు. అధికారిక బాధ్యత కలిగిన వ్యక్తులే ఈ ప్రక్రియలో పాల్గొన్నారా? లేక ఇతరులు నిర్వహించారా? అనే విషయాలు విచారణలో బయటపడాల్సి ఉంది. ముఖ్యంగా వయస్సు నిర్ధారణ విధానాలు పాటించబడాయా లేదా అన్నదానిపై దృష్టి సారిస్తున్నారు.ఇదిలా ఉండగా, ఈ ఘటనపై పోలీస్ శాఖ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశమున్నట్లు తెలుస్తోంది.బాల్య వివాహాల నివారణకు సంబంధిత శాఖలు మరింత సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# సిపిఐ పాదయాత్రను విజయవంతం చేయండి ..సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు

**ధర్మవరం రూరల్ ఏప్రిల్ 09 సీమవార్త :**

ఏప్రిల్ 10, 11,12 వ తేదీలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని విబిజీ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పాదయాత్రను ప్రజలు, సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంస్థలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు తెలిపారు. ఈ మూడు రోజుల పాదయాత్రలో అనంతపురం సిపిఐ జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి, శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉంటారని తెలిపారు.ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఏప్రిల్ 10వ తేదీన 10 గంటలకు సమతా గ్రామం దగ్గర ప్రారంభమై ఆకుతోటపల్లి ఎస్కే యూనివర్సిటీ, మధ్యాహ్నం ఒంటిగంటకు పుడమి ఎస్టేట్ కృష్ణంరెడ్డిపల్లి క్రాస్ వద్ద భోజనం, మనీలా క్రాస్, రాత్రి బస సంజీవపురం కాటమయ్య కొండ దగ్గర ఉంటుందని తెలిపారు. ఏప్రిల్ 11వ తేదీ రెండవ రోజు ఉదయం 9 గంటలకు కాటమయ్య కొండ దగ్గర ప్రారంభమై లింగారెడ్డిపల్లి అనంతసాగరం మాల్యవంతం తర్వాత రాత్రి భాషా పప్పూరు సాయిబాబా గుడి దగ్గర ఉంటుందన్నారు. ఏప్రిల్ 12వ తేదీ మూడవరోజు ఉదయం 9 గంటలకు సాయిబాబా గుడి దగ్గర ప్రారంభమై బండపల్లి బహిరంగ సభ స్థలం వరకు పాదయాత్ర జరుగును అని తెలిపారు. ఈ పాదయాత్రలో పాల్గొంటున్న నాయకులలో సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కే. రామకృష్ణ. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, బి కే ఎం యు జాతీయ ప్రధాన కార్యదర్శి




గుల్జార్ సింగ్ గోరియా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ సి డబ్ల్యూ సి మెంబర్ రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి నాయకులు శైలజనాథ్ ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని తెలిపారు. ఇక బహిరంగ సభలో మాజీ ఎంపీ. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా, మాజీ ఎమ్మెల్యే సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ జాతీయ నాయకులు నారాయణ, పీకే ఎం యు జాతీయ ప్రధాన కార్యదర్శి, సిపిఐ జాతీయ కార్యదర్శి నీరాజ, మాజీ ఎంపీ సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, బి కే యం యు జాతీయ కార్యదర్శి వి ఎస్ నిర్మల్, మాజీ ఎమ్మెల్సీ పీకేఎంయు జాతీయ నాయకులు జల్లి విల్సన్, బి కే ఎం యు రాష్ట్ర అధ్యక్షులు కోటేశ్వరరావు, బి కే ఎం యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ తో పాటు అన్ని వామపక్షాల సిపిఐ, సిపిఎం, సిపిఎంఎల్, సిపి ఎం ఎల్, సిపిఐ ఎంఎల్ న్యూ డెకరసి, ఎస్ యు సి ఐ, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ, సిపిఐ ఎంఎల్ లిబరేషన్, ఎం సిపిఐయు, రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ, జాతీయ, రాష్ట్ర నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని తెలిపారు. కావున నియోజకవర్గంలోని సిపిఐ, సిపిఎం, వివిధ వామపక్షాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంస్థల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరాలు పేద ప్రజలకే అంకితం.

- మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.
- ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని సందర్శించిన హరీష్ బాబు.

**ధర్మవరం ఏప్రియల్ 09, సీమ వార్త :** ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో రెండవ రోజు కూడా ఘనంగా ఉచిత కంటి పరీక్షా శిబిరం విజయవంతంగా కొనసాగుతోంది. మంత్రి ప్రత్యేక చొరవతో, సంస్కృతి సేవా సమితి సహకారంతో, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ ద్వారా ధర్మవరం పోతుకుంట ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్ష శిబిరం రెండోవ రోజు కూడా విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా శిబిరాన్ని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు సందర్శించి అక్కడ జరుగుతున్న వైద్య సేవలను పరిశీలించి వైద్య బృందాన్ని అభినందించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రజల ఆరోగ్యంపై చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ వల్లే ఇలాంటి అత్యాధునిక వైద్య సేవలు ధర్మవరం ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ,పట్టణ ప్రాంతాల ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, నాణ్యమైన కంటి వైద్య సేవలను తమ ప్రాంతంలోనే పొందగలగడం మంత్రి సేవా దృక్పథానికి నిదర్శనమని ఆయన తెలిపారు. రెండోవ రోజు శిబిరంలో మొత్తం 201 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో 24 మందిని కంటిశుక్లం (క్యాటరాక్ట్) శస్త్రచికిత్సలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన ఈ రోగులకు ఈనెల 12వ తేదీ నుండి 16వ తేదీ వరకు ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించబడతాయని వెల్లడించారు. అలాగే వివిధ రకాల దృష్టి లోపాలతో బాధపడుతున్న 30 మందిని చెన్నైలోని బేస్ హాస్పిటల్‌కు రిఫర్ చేసినట్లు తెలిపారు. ఈ శిబిరం ఈనెల 14వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగుతుందని, కంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న



ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ కంటి పరీక్షలు చేయించుకోవాలని హరీష్ బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ధర్మవరం నియోజకవర్గంలో మరింత విస్తరించనున్నాయని, ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుకలు

**ఓబులదేవరచెరువు (ఏప్రిల్10)సీమవార్త:** ఆర్డిటి వ్యవస్థాపకులు, ప్రముఖ సమాజ సేవకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా జరిపారు.అలాగే మండలంలోని కొండకమర్లకు చెందిన ఉపాధి కూలీలు వారి పనుల వద్ద విన్సెంట్ ఫెర్రర్ 16వ జయంతి వేడుకలు సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... ఇతర దేశం నుంచి వచ్చి ఇక్కడి వారి కష్టాలు గుర్తించి ఆర్డిటి సంస్థను నిర్మించి నిరుపేదలకు అండగా నిలిచినందుకు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షులు ఎస్. రామాంజనేయులు తోపాటు పలువురు ఉపాధి కూలీలు మెట్లు పాల్గొన్నారు.

